క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జరుగుమల్లి (సింగరాయకొండ): నందనవనంలో ఆదివారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారని.. జయప్రదం చేయాలని నేతలు కోరారు.

రేపు బింగినపల్లిలో..

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లి గ్రామంలో సోమవారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న బోర్డు అధికారులు, సిబ్బంది

కందుకూరు: నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని యోగా గురువు బీవీ రమణ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం కనిగిరి రోడ్డులోని ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో సిబ్బంది, అధికారులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో యోగాసనాలను వేయించారు. ప్రాణాయామం, యోగను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. వేలం కేంద్రాల నిర్వహణాధికారులు చైన్‌రామ్‌మీనా, రాజగోపాల్‌రెడ్డి, సిబ్బంది సీహెచ్ శ్యామ్‌సుందరం, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం కర్ర ఊరేగింపు



సింగరాయకొండ-ధ్వజస్తంభం కర్రను ట్రాక్టరు పై ఊరేగిస్తున్న దృశ్యం

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన ధ్వజస్తంభం కర్రకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి ఆలయం వరకు ట్రాక్టర్‌పై ఊరేగించగా చిన్నారులు, మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి. కృష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేష నరసింహాచార్యులు, ట్రస్టుబోర్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'



మద్దిపూడి: గంగపాలెంలో పథకాల గురించి వివరిస్తున్న దృశ్యం



సూరారెడ్డిపాలెంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

టంగుటూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. సూరారెడ్డిపాలెంలో శనివారం తక్కెలపాటి సుధాకర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కుటుంబాలను సందర్శించారు. శ్రీను, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిపూడి: స్థానిక మద్దిపూడి సచివాలయ పరిధిలోని గంగపాలెం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తూ ఇంటి యజమానుల అనుమతితో స్టిక్కర్లు అంటించారు. వనిపెంట మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ వనిపెంట సుశీల, భూశిపల్లిపెదకాశిరెడ్డి, గృహసారథి భూశిపల్లి నాల్గో కాశిరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద మంచినీటి కేంద్రం ప్రారంభం

కనిగిరి రూరల్: రంజాన్ ప్రత్యేక నమాజుకు(ఈద్గా వద్దకు) వచ్చే ముస్లింల దాహార్తీ తీర్చిందేందుకు కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కూలింగ్ వాటర్ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం ప్రారంభించారు. కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఉచిత నీటి సరఫరా చేయడాన్ని కొనియాడారు. చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎస్సై దాసరి ప్రసాద్, కౌన్సిలర్లు షఫీ ఆజాద్, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, న్యాయవాది సుమైర్, బన్ను, హన్ను, మాజీ ఎంపీటీసీ జిలాని, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, సయ్యద్ నాయబ్ రసూల్, నాగూర్‌వలి, జానీ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





కనిగిరిలో ఈద్గా వద్ద ప్రత్యేక దువాలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, నేతలు, దువా చేస్తున్న ఇమామ్



టంగుటూరులో ఈద్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో వరికూటి, చింతపల్లి, సామంతుల



పొన్నలూరులో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



మొగళ్లూరులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

● కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు

కనిగిరి రూరల్: ముస్లింల అతిముఖ్యమైన పండుగ రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) ను శనివారం కనిగిరిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. 30 రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం నిర్వహించుకునే రంజాన్ పండుగ అత్యంత వైభంగా జరిగింది. వేకువజామునే లేచి కాలకృత్యాలు తీర్చుకుని, కొత్త దుస్తువులు ధరించి, గుభాళించే అత్తరులు, సెంటులు పూసుకుని మసీదుల వద్దకు చేరారు. పట్టణంలోని ముస్లింలంతా స్థానిక దర్గా మసీద్ (ఛోటీ మసీద్) వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి అల్లాహు అక్బర్..అల్లా హు అక్బర్. లాయిలాహ ఇల్లేల్లాహ. అల్లాహు అక్బర్..వల్లిల్లా ఇలహం అనే తక్బిర్ చదువుతూ కనిగిరి పెద చెరువు వద్ద ఉన్న ఈద్గా వద్దకు వెళ్లారు. ఈద్గా ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా మౌలాన బయాన్ చేశారు. ప్రవక్త చూపిన సత్ మార్గాలు, తోటి వారికి సహాయం చేయాలనే సేవాగుణం, రంజాన్ విశిష్టత, ప్రాముఖ్యతలను గూర్చి వివరించారు. అనంతరం ఈద్గాలో మౌలాన మొహమ్మద్ అలీ (మత గురువు) రంజాన్ ప్రత్యేక నమాజును చదివించారు. ఈ సందర్భంగా మౌలాన మొహ్మద్ అలీ ఎంతో నియమనిష్టలతో ×దువా× చేశారు. ప్రత్యేక నమాజు అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ (రంజాన్ శుభాకాంక్షలు) తెలుపుకున్నారు.

ముస్లింల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి -ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమానవ సమానత్వానికి, భక్తికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు షఫీ ఆజాద్, ఖాజామొహిద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎస్కే జిలానీ, మాజీ కౌన్సిలర్లు ఎస్కే ఫయాజ్, గడ్డం మస్తాన్ వలి, ఎస్కే షరీఫ్, జానీ, సయ్యద్‌నాయబ్ రసూల్, రహిమాన్, విశ్రాంత ఎంఈఓ మస్తాన్‌వలి, డాక్టర్ నాయబ్ రసూల్, మన్సూర్, నాగూర్‌వలి, రహిమాన్, షరీఫుద్దీన్, పండ్ల ఖాదర్, గ్యాస్ సందాని, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, సీహెచ్ సాల్మన్, పార్టీ పట్టణ ,మండల అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పెన్నా ఏడుకొండలు, రామనబోయిన శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో ముస్లింలు రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హనుమంతునిపాడు, జమాన్‌ఖాన్ పల్లి, వాలిచర్ల, నందనవనం, కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, వీరరాంపురం గ్రామాల్లో తెల్లవారుముజానే మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేశారు. మత పెద్దలు దైవ సందేశం వినిపించారు. ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పామూరు: రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని ఈద్గా మైదానానికి ముస్లింలు అధిక సంఖ్యలో చేరుకొని ప్రార్థనలు చేశారు. మతపెద్దలు రంజాన్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో వైస్ ఎంపీపీ షేక్.రషీద్, కోఆప్షన్ సభ్యుడు షేక్.నాయబ్‌రసూల్, వైఎస్ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే.సెంట్రింగ్‌చాంద్‌బాషా, ఎంపీటీసీ సభ్యుడు షేక్.అబ్దుల్, కూటాగుండ్ల నాయబ్‌రసూల్, షేక్.ఖాదర్‌బాషా, బారాషరీఫ్, ఎంఏటీ నాయబ్‌రసూల్, ముజావర్ ఖాజామొహిద్దీన్, షేక్.అబ్దుల్ ఖాదర్, షేక్.హాజీగౌస్ పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి సుజాత శుభాకాంక్షలు తెలిపి పట్టణంలో జరిగిన విందులో పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలను విరమించి ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. చౌటగోగులపల్లి, గుంటుపల్లి, తలకొండపాడు, నేరేడుపల్లి గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీఎస్‌పురం , కోవిలంపాడు, డిజిపేట, అరివేముల, ఆనికాలపల్లి, నల్లమడుగుల, ఉప్పలపాడు, చెన్నపునాయునిపల్లి, విబైలు, పెదగోగులపల్లి గ్రామాల్లోని ఈద్గాల వద్దకు ముస్లింలు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రార్థభలు చేశారు.

కొండపి: మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు ఘనంగా రంజాన్ పర్వదినాన్ని శనివారంనిర్వహించుకున్నారు. జాళ్లపాలెం రోడ్డులో వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. బాబూరావు, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆరికట్ల కోట్లింగయ్య , హరినారాయణ, గొట్టిపాటి మురళి,దివి శ్రీనివాసరావు, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, రాజీవ్‌చౌదరి, వల్లంరెడ్డి రమణారెడ్డి, చిన్నబ్బాయి, వంకాయలపాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ఈద్గమిట్ట దర్గా, సోమరాజుపల్లి పంచాయతీలోని పకీరుపాలెం దర్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జరుగుమల్లి మండలంలోని నందనవనం పంచాయతీలో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టంగుటూరు: ఫైర్ స్టేషన్ వద్దు ఉన్న ఈద్ వద్ద వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సింగరాయకొండ వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి కలిసి, ఎస్సై ఖాదర్ బాషా, ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు పేదలకు మిఠాయిలు పంచారు.

పొన్నలూరు: నూతన వస్త్రాలు ధరించి తెల్లవారుజాము నుంచే ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

వెలిగండ్ల: మండలంలోని వెలిగండ్ల, జాళ్లపాలెం, మొగళ్లూరు, పి.నాగులవరం, కంకణంపాడు, గండ్లోపల్లి, చౌడవరం తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు కఠిన నియమాలతో ఉపవాసం ఉన్నారు. త్యాగానికి, సేవానిరతికి మారుపేరు రంజాన్‌ను పురస్కరించుకొని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



సింగరాయకొండ: ఈద్గమిట్ట దర్గా వద్ద ప్రార్థనలు జరుపుకుంటున్న దృశ్యం



జమాన్‌ఖాన్‌పల్లిలో ముస్లింల ప్రార్థనలు



పామూరు ఈద్గావద్ద దువాలో పాల్గొన్న ముస్లింలు



సీఎస్‌పురం: ఈద్గాల వద్ద ముస్లింల ప్రార్థనలు



కొండపి: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గడప గడపకూ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మోపాడులో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన పాలన సేవలు అందించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్, జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కలను సాకారం చేశారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మోపాడు సచివాలయ పరిధిలోని మోపాడు, కొండారెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా గ్రామాల్లో సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొందరు కందుకూరు పామూరు 167బి జాతీయ రహదారి నుంచి కొండారెడ్డిపల్లె గ్రామం వరకు రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికితేగా త్వరలో రోడ్డు నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు. మోపాడు, కొండారెడ్డిపల్లె గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలపై ఎమ్మెల్యే బుర్రా వెంటనే సచివాలయ సిబ్బందితో మాట్లాడి పరిష్కారానికి చొరవచూపారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం లేకుండా చూడాలి

సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అలసత్వం లేకుండా అంకితభావంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండు కళ్లగా భావిస్తున్నారని అందుకు తగ్గట్టుగా సచివాయ సిబ్బంది పనిచేసి ప్రభుత్వానికి పేరుప్రతిష్టలు తేవడంతోపాటు ప్రజామన్ననలు పొందాలన్నారు. ముందుగా మోపాడు బంగ్లావద్ద ఎస్టీకాలనీవాసులకు కేటాయించనున్న లే అవుట్ స్థలాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి యుద్ధ ప్రాతిపదికను లేఅవుట్ వేసి ఎస్టీలందరికీ నివేశనాస్థలాలు ఇవ్వాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, సచివాలయాల మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో మహిళలు స్వయం సంవృద్ధి



లబ్ధిదారురానికి బుక్‌లెట్ అందజేస్తున్న యాదాల సాయి, ఖాదర్‌బాషా

పామూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలతో మహిళలు స్వయం సంమృద్ధి దిశగా పయనిస్తున్నారని సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్‌లు అన్నారు. పామూరు అంకాళమ్మవీధి, ఎస్టీకాలనీ, వడ్డెపాలెంలలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. గత టీడీపీ పాలన, నేటి వైఎస్సాఆర్ సీపీ పాలన మధ్య వ్యత్యాసాన్ని వారికి వివరించారు. పేదలకై సంక్షేమ పథకాలకు అర్హత ఉంటే వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని త్వరితగతిన పథకాలు మంజూరవుతాయని హామీ ఇచ్చారు. ఓగూరి ఏడుకొండలు, వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, నీరుకట్టు నాయబ్‌రసూల్, సచివాలయ కన్వీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇంటింటా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలేనని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. వేములపాడు, లింగంగుంట్ల, వీరరాంపురం గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు జాబితాను చదివి వినిపిస్తున్నారు. ప్రభుత్వసంక్షేమ పథకాలతో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ హయాంలో పేదల సొమ్మును ఏ విధంగా దోచుకుంది, వైఎస్సార్ సీపీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన ఎలా సాగుతుందో వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఒప్పందంతో జగనన్నా నీవే మా భవిష్యత్ స్టిక్కరును గోడకు అంటిస్తున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గృ హ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సచివాలయ కన్వీనర్లు తిరుపతయ్య, గుంటక రమణారెడ్డి, చెక్కా రాముడు, కొండె పోగు రాబట్, ఆలా శివ, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పేదలు కష్టాలు తెలిసిన జననేత జగన్



సింగరాయకొండ: ఇఫ్తార్ విందులో వరికూటి



నెన్నూరుపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అశోక్‌బాబు దంపతులు

నెన్నూరుపాడు (కొండపి): రాష్ట్రంలో పేద ప్రజలు కష్టాలు తెలుసుకుని పాలన సాగిస్తున్న జన హృదయనేత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొండపి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. నెన్నూరుపాడులో శనివారం కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆయన సతీమణి వరికూటి లక్ష్మీతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పేదలకులబ్ధి చేకూరడం ఓర్చుకోలేని బూర్జువా టీడీపీ పార్టీ చంద్రబాబు అండ్‌కో జగనన్నపై విషం చిమ్ముతున్నారన్నారు. సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వల్లంరెడ్డి రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వరికూటి అశోక్‌బాబు

మండలంలోని నెన్నూరుపాడు గ్రామం దాటిన తరువాత ఆర్ అండ్‌బీ రోడ్డు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటనలో గాయాలపాలైన వృద్ధుడిని అటు వైపుగా వెళ్తున్న అశోక్‌బాబు చూసి ఆగారు. 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయించి క్షతగాత్రుని ఒంగోలు రిమ్స్‌కు పంపించారు. అశోక్‌బాబు చూపిన మానవత్వానికి అంతా అభినందనలు తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు

సింగరాయకొండ: రంజాన్ పండగను ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారని వరికూటి అశోక్‌బాబు అన్నారు. పెద్ద మసీదు వద్దగల వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు షేక్ కాలేషా ఇంటి వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో వరికూటి పాల్గొన్నారు. తాను సుమారు లక్ష గడపలు తిరిగానని.. సాంకేతిక కారణాల వలన పథకాలు అందలేదు తప్ప ఇతర పార్టీల వారికి కూడా అందాయని గుర్తు చేశారు. వరికూటి అశోక్‌బాబు సతీమణి లక్ష్మి, కుమారుడు గౌతమ్, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, చింతపల్లి హరిబాబు, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, రాయి పేర్రాజు, సోమిశెట్టి సురేష్‌బాబు, జి. శ్రీహరిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శివకోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మద్దిపూడి: మండలంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థమైయ్యే రీతిలో వివరించాలని, వైఎస్సార్‌సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు శనివారం సూచించారు. మండలంలోని సన్నమూరు గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు మంచి చేయడం టీడీపీకి ఇష్టం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మొల్లల శివరామిరెడ్డి, వనిపెంట మల్లికార్జునరెడ్డి, అలికేపల్లి వెంకటరెడ్డి, బాలచెన్నారెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి, చెన్నారెడ్డి వెంకటరెడ్డి, యహోన, కోటేష్, లక్ష్యయ్య, మాలకొండయ్య పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు సయ్యద్ హనీఫ్



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందచేస్తున్న వై రవీంద్ర బాబు

కనిగిరి రూరల్: నిస్వార్థ ప్రజా సేవకుడు సయ్యద్ హనీఫ్ అని సీపీఐ రాష్ట్ర నాయకుడు వై రవీంద్రబాబు అన్నారు. హనీఫ్ 32వ వర్ధంతిని కనిగిరిలో శనివారం ఘనంగా నిర్వహించారు. హనీఫ్‌నగర్‌లోని స్థూపం వద్ద జీపీ రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వై రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హనీఫ్ పేద వర్గాల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. కనిగిరి మేజర్ గ్రామ పంచాయతీకి 15 ఏళ్లు ఉపసర్పంచ్‌గా సేవలందించారని గుర్తు చేశారు. ఎస్టీయూ రాష్ట్ర మాజీ నాయకులు బ్యాంగి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హనీఫ్ నీతి, నిజాయితి, పోరాట పటిమ గల నాయకుడని కీర్తించారు. నేటి తరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. హనీఫ్, మొహ్మద్ కైఫ్‌ల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేశారు. పేదలకు చీరలు, బియ్యం పంపిణీ, 10,13వ వార్డుల్లోని పారిశుధ్య కార్మికులకు దుస్తులు, ఇటీవల ప్రమాదానికి గురై మంచంలో ఉన్న పారిశుధ్య కార్మికుడు ప్రసాద్‌కు బియ్యాన్ని హనీఫ్ సతీమణి రాబియాబి చేతుల మీదుగా పంపిణీ చేశారు. హనీఫ్‌నగర్‌లో మినరల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ, వివిధ సంఘాల నాయకులు జి.బాలిరెడ్డి, గాయత్రి, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, సయ్యద్ జిలానీ, ఎస్‌డీ మౌలాలి, షరీఫ్, అంరుల్లా, తిరుపాలు, పవన్, నాసర్, ఏ కోటయ్య, అశోక్, వెంకటేశ్వర్లు, నారాయణ పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.9,68,242

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.9,68,242 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.28,400, తలనీలాలు రూ.34,125, ప్రత్యేక దర్శనం రూ.2,00,300, లడ్డుప్రసాదాలు రూ.1,79,165, అన్నదానం రూ.4,49,532, రూమ్‌అద్దెలు రూ.25,960 వచ్చినట్లు తెలిపారు.